నిరసనలతో దద్దరిల్లిన గ్రామసభలు

● పథకాల మంజూరులో స్పష్టత లేదంటూ ఎమ్మెల్యేలను నిలదీసిన స్థానికులు
● రోడ్డుపై బైఠాయించి ఆందోళన, విపక్షాల మద్దతు

గోప్లాపూర్‌లో ప్రజలకు నచ్చ చెబుతున్న చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

ఊట్కూర్, జనవరి 23: మండలకేంద్రంలో గురువారం ఎంపీడీవో ధనుంజయగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభ నిరసనలతో దద్దరిల్లింది. సభకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతుండగా.. పథకాల మంజూరులో స్పష్టత లేదని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు గతంలోనే దర ఖాస్తులు స్వీకరించారని, గ్రామసభలతో మళ్లీ దరఖాస్తులు స్వీకరించి ప్రజలను మభ్య పెట్టడం తప్పా ఒరి గేదేముందని బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యేను ప్రశ్నించారు. స్థానికంగా పాఠశాల విద్యార్థులకు గ్రౌండ్ సమస్య ఉందని, శ్మశానవా టికకు పెద్ద చెరువు నీరు చేరడంతో శవాలను ఖననం చేసేం దుకు ఇబ్బం దులు పడుతున్నామని, అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వేదికపై అధికారులను కూర్చోబెట్టకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులు కూర్చోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న రైతుబంధు పథకాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ నిలిపి వేసిందని, రైతు బంధు ఎప్పటినుంచి అమలు చేస్తారు.. ఎన్ని ఎకరాలకు ఇస్తారో చెప్పాలని బీఆర్‌ఎస్ నాయకులు శివా రెడ్డి, తరుణ్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ దవాఖానలో ప్రసవం కోసం సౌకర్యాలు లేక గర్భిణులు ఇబ్బందులకు గురవుతున్నా పట్టించునే నాథుడులేడని, కనీసం కరెంటు సౌకర్యం కూడా లేకపోతే ఎలా అంటూ ఎమ్మెల్యేపై ప్రశ్నల వర్షం కురి పించారు. స్పందించిన ఎమ్మెల్యే అక్కడే ఉన్న వైద్యులతో దవాఖాన సమస్య గురించి ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే తనకు అత్యవసర సమావేశం ఉందంటూ సభ మధ్యలోనే వెళ్లి పోవడంతో అధికారులు ప్రకటించిన జాబితాలో తమ పేర్లు లేవని జీపీ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే వచ్చి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్సై కృష్ణంరాజు, పోలీసులు జోక్యం చేసుకోగా తమ సమస్యను పరిష్కరిస్తే తప్పా కదిలేది లేదని భీష్మించారు. కాగా, ప్రజల నిరసనలు, నిలదీతల నడుమ అధికారులు దర ఖాస్తులు స్వీకరించి సభను ముగించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఉమాపతి, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునిమోక్షం, పెద్దదర్పల్లిలో రసాభాస

హన్వాడ, జనవరి 23: ప్రజాపాలనలో భాగంగా నాలుగు పథకాలపై నిర్వహించిన గ్రామసభలు మండలంలోని ముని మోక్షం, పెద్దదర్‌పల్లిలో గందరగో ళంగా కొనసాగాయి. మునిమో క్షంలో ప్రారంభమైన గ్రామసభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో 50మంది పేర్లు చదవడంతో అర్హులైన లబ్ధిదారుల పేర్లు రాకపోడంతో గ్రామస్తులు ఒక్కసారిగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో సభ గందర గోళంగా మారింది. ఒక్కడే ఉన్న కానిస్టేబుల్ అక్కడికి చేరు కొని గ్రామస్తులను సముదాయించారు. గ్రామంలో పూర్తిగా భూమి లేనివారు 20మంది ఉన్నారు. ఇంతమందివి ఎలా వచ్చాయని అధికారులను అడిగారు. కొంతమంది పేర్లు తొలగించాలని పట్టు బట్టారు. పెద్దర్‌పల్లిలో ఎన్నికల హామీలు అర్హులైన ప్రతిఒక్కరికీ ఇవ్వాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. లేకుంటే లబ్ధిదారులతో ఆందో ళన చేస్తామన్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేల పింఛన్ ఇస్తామని చెప్పి ఏడాదవుతున్నా.. ఎందుకు ఇవ్వడంలేదని అధికారులను నిలదీయడంతో సభ రసాభాసగా సాగింది. మునిమో క్షంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అని తారెడ్డి, దొర్రితండా, పల్లె మోనికాల సీవో డీఆర్డీవో నర్సింహులు తోపాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఊరోళ్లకు నోరెళ్ల బెట్టారు

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 23: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ వస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ఊరూరా గ్రామసభలు నిర్వహించి మభ్యపెట్టేం దుకు ప్రయత్నిస్తుంది. గురువారం కౌకుంట్ల మండలం రేకులంపల్లిలో అధికారులు ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. సభలో కేవలం రేషన్ కార్డులు, ఇండ్లు, రైతుభ రోసా వంటి పథకాల కోసం లబ్ధిదారులు దర ఖాస్తులు చేసుకుంటే వాటిని చదివి విని పిస్తున్నారు. ఎప్పటినుంచి ఇస్తారన్న సంగ తి చెప్పడం లేదు. దీంతో గ్రామానికి చెందిన రవీందర్‌రెడ్డి అధికారులను నిలదీశాడు. అలాగే గ్రామస్తులు రూ.4వేల పింఛన్, మహిళలకు ఇస్తానన్న రూ.2500, వానకాలంలో రైతులకు ఇవ్వకుండా ఎగ వేసిన రైతుబంధు గురించి అడిగారు. ఈ ప్రశ్నలకు మా దగ్గర సమా ధానం లేదని, కేవలం ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిపై అధికారులు సమాధానం చెప్పకుండా సభను ముగించి వెళ్లి పోయారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకుల మధ్య గొడవ

భూత్పూర్, జనవరి 23: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయడంలేదని పట్ట ణంలోని 3వ వార్డులో గురువారం నిర్వహించిన గ్రామసభలో ప్రజలు అధికారులు, అధికార పార్టీ నాయకులను నిల దీశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణా ధ్యక్షుడు నవీన్ గౌడ్, వార్డు కౌన్సిలర్ శ్రీనివా సరెడ్డి మాట్లాడిన మాటలకు ఇరు పార్టీల(కాంగ్రెస్, బీఆర్‌ఎస్)నాయకుల మధ్య జరి గిన గొడవకు ప్రజలు స్పందించి ఎన్నిసార్లు దరఖాసు చేసుకోవాలని అధికారులపైకి లేచారు. దీంతో ఎస్సై ఖాదర్ తోపాటు పోలీసులు చొరవ చేసుకొని నాయకులు, ప్రజలను అదుపులోకి తెచ్చారు. ఇప్పుడు గ్రామసభలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ఇస్తారని వస్తే అధికారులు కేవలం దరఖాస్తుకున్న వారిపేర్లు చెప్పడం ఆగ్రహాన్ని తెప్పించింది. అనంతరం అధికారులు జాబితాలో పేర్లు రానివారు ఉంటే మళ్లీ దర ఖాస్తు చేసుకోవాలని చెప్పారు. గందరగోళం మధ్య గ్రామసభ పూర్తి చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, మురళీధర్ గౌడ్, సత్యనారాయణ, బోరింగ్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఏ ఊర్లో చూసినా.. నిరసనలు, నిలదీతలు

కృష్ణ, జనవరి 23: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో ఆరు గ్యారెం టీ అమలుకు లబ్ధిదారుల ఎంపిక జాబితాలో అనర్హుల పేర్లు ఉన్నాయంటూ అధికారులను నిలదీస్తున్నారు. మండలంలోని హిందూపూర్‌లో గురువారం నిర్వహించిన గ్రామసభలో.. అర్హత ఉండి కూడా గతంలో దరఖాస్తు చేసుకున్నా జాబితాలో తమపేర్లు రాలేదని అధికారులపై మండిప డ్డారు.

శేక్‌పల్లి గ్రామసభలో రగడ

మహ్మ దాబాద్ జనవరి 23: మండలంలోని నంచర్ల, కొలి విఠుచ్చతండా, అన్నారెడ్డిపల్లితండా, శేక్‌పల్లిలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. శేక్‌పల్లిలో అధికారులు అర్హుల లిస్టు చదువుతుండగా పథకాలు ఇచ్చేది 10నుంచి 15మంది అయితే వందల మంది పేర్లు చదివి అందరికీ ఆశ ఎందుకు కల్గిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ హామీలు ఎక్కడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా కాలయాపనకు గ్రామసభలు నిర్వహిం చడం ఏమిటని గ్రామస్తులు తీవ్ర స్థాయిలో అధికారులతో వాగ్వాదానికి దిగారు. అక్కడే ఉన్న కాంగ్రెస్ నాయకులు కల్పిం చుకొని గ్రామస్తులను దూషించారు.

వార్డుసభల్లో నిరసనలు.. నిలదీతలు

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 23: ప్రభుత్వ పథకాల అమలుకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు నిర్వహిస్తున్న వార్డు సభలు మూడోరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గురువారం పట్ట ణంలోని పలు వార్డుల్లో నిర్వ హించిన వార్డుసభలు నిరసనలు, నిలదీతలతో దద్దరిల్లాయి. లబ్ధిదారుల ఎంపికలో లోటుపాట్లు ఉన్నాయంటూ.. అర్హుల పేర్లు జాబితాల్లో లేవంటూ జనం తిరగబడ్డారు. అర్హుల పేర్లు అందరికీ అందుబా టులో ఉంచకుండా కేవలం ఫోన్లలో పంపించామని ఒకరు.. చదివి విని పిస్తున్నామంటూ మరొకరు చెబుతుండడంతో జనం అవాక్కయ్యారు. అర్హుల పేర్లతో జాబితాలు సిద్ధం చేశారా.? అంటూ మరికొందరు ప్రశ్నించారు. ఎవ్వరు ప్రశ్నించినా.. క్షణాల్లో అక్కడ పోలీసులు ప్రత్య క్షమవుతూ అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వారికి సర్ధిచెప్పి అక్కడ్నుంచి పంపించేస్తున్నారు. వార్డు నెంబర్ 2, 6, 9, 10, 11, 23, 29, 31, 33, 34, 36, 37, 47 పరిధిలోని పలు ప్రాంతాలు ఎను గొండ, ఊరుగుట్ట, పాల కొండ, పాతపాల మూరు, న్యూప్రేమ్‌నగర్, ధోబీవాడ, వీరన్న పేట, టీడీ గుట్ట, కొత్తగంజ్, మున్సిపల్ కార్యాలయం తదితర చోట్ల వార్డు సభలు నిర్వ హించారు. పాతపాల మూరు, ధోబీవాడలో చేపట్టిన వార్డు సభల్లో పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. గతంలో చేసుకున్న దరఖాస్తులకు సంబంధించిన జాబితాలు ప్రదర్శిం చకుండా కేవలం చదివి విన్పిం చడం ఏంటని ప్రశ్నించారు. ధోబివాడలో కనీసం దరఖాస్తు చేసుకు నే దుకు తెల్ల పేపర్లు ఉంచలేదని పలువురు వాపో యారు. వార్డు సభల్లో అధికారులు కన్పిం చక పోగా అంతా కాంగ్రెస్ నాయకులే అన్నట్లుగా వ్యవ హరించారు. కొందరు మహి ళలు, వ్యక్తులు అభ్యంతరాలు వ్యక్తం చేయగా.. వారిని పోలీసులు వారించారు. ఏదైనా సామరస్య పూర్వకంగా విన తులు, అర్జీలు, దరఖాస్తులు సమర్పించాలని గొడవకు దిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ధర్మాపూర్‌లో అధికారులపై ప్రశ్నల వర్షం

పాలమూరు, జనవరి 23: మహబూ బ్‌నగర్ రూరల్ మండలంలోని ధర్మాపూర్‌లో గురువారం నిర్వహించిన గ్రామసభలో అధికారులను గ్రామస్తులు ఆరు గ్యారెం టీల్లో ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇల్లు కేటాయింపు లబ్ధిదారులకు అందడంలేదని నిలదీశారు. సభలో ఒక్కసారిగా అధికారులపై గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపించారు. అనంతరం రూరల్ తాసీల్దార్ సుందర్‌రాజ్ జోక్యం చేసు కొని సభను ప్రశాంతంగా కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ సతీష్, ఈసీ అంజత్, ఏఈవో హనుమంతు, టీపీ కవిత, గ్రామస్తులు ఉన్నారు.

శేక్‌పల్లిలో కాంగ్రెస్‌లతో గ్రామస్తుల వాగ్వాదం

జిల్లాకేంద్రంలో నిలదీస్తున్న వ్యక్తిని వారిస్తున్న పోలీసులు

ఓబీసీ అడ్వైజర్ శ్రీనివాస్‌గౌడ్‌కు సన్మానం

శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

హన్వాడ, జనవరి 23: గోవాలో ఇటీవల నిర్వ హించిన బీసీ సదస్సులో ఆలిండియా ఓబీసీ అడ్వైజర్‌గా మాజీ మంత్రి శ్రీనివా స్ గౌడ్ ఎన్ని కైన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, మాజీ సర్పంచ్ చెన్నయ్య, ఎస్టీ సెల్ మండలా ధ్యక్షుడు హరిచందర్‌తోపాటు మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు మాజీ మంత్రిని పూలమాల, శాలువాతో సన్మానించారు. బీసీ రిజ ర్వేషన్లు సాధించే వరకు పోరాటం కొనసా గించాలని.. మీ వెంటే మేముం టామని తెలిపారు.

నిరంజన్‌ను పరామర్శించిన మాజీమంత్రి

నవా బ్‌పేట, జనవరి 23: మండలంలోని కొల్లూరుకు చెందిన బీఆర్‌ఎస్ యువ నాయకుడు పిట్టల నిరంజన్‌ను గురువారం మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి పరామర్శించారు. పిట్టల నిరంజన్ సోమవారం రాత్రి కొల్లూరు నుంచి నవా బ్‌పేటకు వస్తుండగా అమ్మాపూర్ శివారులో బైక్ అదుపు తప్పి తీవ్రగా యాలయ్యాయి. హైదరా బాద్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి దవాఖానకు చేరుకొని నిరంజన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు మెరు గైన వైద్యం అందజేయాలని వైద్యులకు సూచించారు. అనంతరం నిరంజన్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అంద జేశారు. మాజీ మంత్రి వెంట బీఆర్‌ఎస్ నాయకులు చందర్‌నాయక్, రఘుగుప్తా, రఘుగౌడ్ తదితరులు ఉన్నారు.

నిరంజన్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 23: కౌకుంట్ల మండలంలో గురువారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పర్యటించారు. ముందుగా రాజో లిలో నూతనంగా నిర్మించిన శివాలయంలో పూజలు చేశారు. గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త తుంగని నరేశ్, అరుణ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన కుమ్మరి నవీన్ ఇటీవల మృతి చెందాడు. నరేశ్ ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సాను భూతి తెలిపారు. అనంతరం ఆంజ నేయ స్వామి ఆలయ పూజారి తమ్మలి శ్రీనివాసులు దశదినకర్మకు హాజరై చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే బీఆర్‌ఎస్ కార్యకర్త సూరక్క శేఖర్ కొద్దిరో జులుగా అనారోగ్యంబారిన పడి ఇంటి దగ్గర చికిత్స పొందుతున్నాడు, అలాగే నీలి సుజాత కాలుకు సెప్టిక్ కారణంగా శస్త్ర చికిత్స చేసుకున్నది. వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసు కొని తమకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు చందుగౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీనుకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

పాలమూరు స్మార్ట్ సిటీగా ఎదగాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

● ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
● ముగిసిన మున్సిపల్ కౌన్సిల్ చివరి సమావేశం

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 23: మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ అమృత్‌సిటీ నుంచి స్మార్ట్ సిటీగా ఎదగాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా సరెడ్డి ఆకాంక్షించారు. మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ చివరి కౌన్సిల్ సమా వేశాన్ని చైర్మన్ ఆనంద్ గౌడ్ అధ్య క్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. రాష్ట్రంలోని 140 మున్సిపాలిటీల్లో పాల మూరు ఒక టిగా ఉండేదని.. సీఎం రేవం త్‌రెడ్డిని ఒప్పించి మహబూ బ్‌నగర్‌ను కార్పొ రేషన్‌గా అప్‌గ్రేడ్ చేయించుకున్నామన్నారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు అభిప్రాయాలను వెల్లడించారు. అధికారులు ప్రజలకు అందుబా టులో ఉండాలని కోరారు. మున్సిపల్ కౌన్సిల్ ముగిసినా.. ప్రారంభించిన పనులు పూర్తయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మొత్తం రూ.43.79కోట్లు అభివృద్ధి పనులకు 15వ ఫైనాన్స్, జనరల్ ఫండ్, ఇతర నిధుల నుంచి కేటా యించేందుకు తీర్మానించారు. సమావేశంలో వైస్ చైర్మన్ షబ్బీర్‌అ హ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

పురపాలికకు 5 వాటర్ ట్యాంకులు

మున్సిపాలిటీకి కొత్తగా వచ్చిన 5 వాటర్ ట్యాంకులు, మౌంటెడ్ ల్యాడర్, జెట్టింగ్ మిషన్లను మహబూ బ్‌నగర్ ఎంపీ డీకే. అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా సరెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, వాహన డ్రైవర్లకు వాటి తాళాలు అందజేశారు. మున్సిపల్ కౌన్సిల్ చివరి సమావేశానికి ఎంపీ హాజరై మాట్లా డారు.

అర్హులందరికీ పథకాలు

● ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 23: ప్రజాప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అంద జేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కౌకుంట్ల మండలం పేరూర్‌లో నిర్వ హించిన గ్రామసభకు ఎమ్మెల్యే ముఖ్య అ తిథిగా హాజరై మాట్లా డారు. వ్యవసాయ యోగ్య మైన భూములకు ప్రతి ఎకరానికి పంటకు రూ.6వేల చొప్పున రైతుభరోసాను వానకాలం, యాసంగి పంటలకు 26వ తేదీ నుంచి రైతుల ఖాతాలో జమ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి సత్యనారాయణ, తాసీల్దార్ కృష్ణయ్య, మండల ప్రత్యేక అధికారి ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, డీటీ సుజాత, ఏవో శివకుమార్, వివిధ శాఖల అధికారులు, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధికి పాటుపడాలి

● ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

మరికల్, జనవరి 23 : పార్టీలక తీతంగా గ్రామాల అభివృద్ధికి పాటుప డతామని పాలమూరు ఎంపీ డీకే అరుణ, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వెంక టాపూర్‌లో రూ.కోటీ 48లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన తీలేరు సింగల్ విండో గోదాం, రూ.20ల క్షల వ్యయంతో నిర్మించిన పెద్దచింతకుంట, ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ భవనాలను వారు ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర నిధులతో అభివృద్ధి చేపడుతామన్నారు. కార్యక్రమంలో తీలేరు సింగిల్ విండో చైర్మన్ రాజేందర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

విధులను నిర్లక్ష్యం చేయొద్దు

నారాయణపేట టౌన్, జనవరి 23 : మున్సిపల్ అధికారులు, సిబ్బంది విధులను నిర్లక్ష్యం చేయరాదని ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం కౌన్సిల్ సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు ఎజెం డాలోని అంశాలపై చర్చించి ఆమోదించారు. 21వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర మాట్లాడుతూ గత ఐదేళ్లలో తన వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కొత్త పాలకవర్గంలో ప్రతి పక్ష కౌన్సిల్ సభ్యులపై పక్షపాత ధోరణి వీడి పట్టణ అభివృద్ధికి అధికార పార్టీ నాయకులు తోడ్పా టునందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం రోజుల్లో మున్సిపల్ పాలకవర్గం పాలన సమయం ముగుస్తుందన్నారు. పారిశుధ్యం, తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే..

ఎమ్మెల్యే పర్ణికారెడ్డి సుభాష్ పట్ట ణంలోని చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివా రెడ్డి, కౌన్సిలర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వెంకటపూర్ లో గోదాంను ప్రారంభిస్తూన్న ఎంపీ, ఎమ్మెల్యేలు

అచల గురువు మృతికి సంతాపం

ఊట్కూర్, జనవరి 23: మండలకేంద్రానికి చెందిన అచల గురువు గురు చి ణానంద దత్తయ్య రాజయోగి(95) గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గ్రామానికి చేరుకుని పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. శుక్రవారం మండలకేంద్రంలో అంత్యక్రియలు నిర్వ హిస్తున్న ఆయన కుమారుడు విజయరామరాజు తెలిపారు.

పేదోడికి అన్యాయం జరిగితే సహించం

● జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి

జడ్చర్ల, జనవరి 23: ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల మంజూరులో ఏఒక్క పేదోడికి అన్యాయం జరిగినా సహించేదిలేదని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి హెచ్చరించారు. జడ్చర్ల మండలంలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలో నిర్వహించిన గ్రామ, వార్డుసభల్లో పాల్గొని మాట్లా డారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుం బానికి ఇల్లు, రేషన్‌కార్డు మంజూ య్యేలా చూసు కోవాల్సిన బాధ్యత ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులదేనన్నారు. అనంతరం మున్సిపాలిటీలోని నేతాజీచౌ క్‌లో సుభా ష్‌చంద్ర బోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గంజాయి దహనం

మహబూబ్‌నగర్, జనవరి 23: మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ పరిధిలో ఈ ఏడాదిలో నమో దైన 5 కేసుల్లో సీజ్ చేసిన 183 కిలోల 490 గ్రాముల ఎండు గంజాయి, 3 కిలోల 725 గ్రాముల ఆల్ప్రాజోలంను బర్నింగ్ బాయిలర్ మిషన్‌లో వేసి దహనం చేసినట్లు ఎస్పీ జానకి తెలిపారు. గురువారం ఎస్పీ ఆదేశాల మేరకు నిషేధిత జిల్లాలో సీజ్ చేసిన గంజాయి, అల్ప్రా జోలంను ఎన్‌డీపీఎస్ చట్ట ప్రకారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలంలోని షాపూర్‌లోని కమాన్ బయో మెడికల్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ కంపెనీకి తరలించినట్లు వివరించారు. దహనం చేసిన గంజాయి విలువ రూ.83,12,250 ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, డీఎస్పీ వెంక టేశ్వర్లు, డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, సీఐ అప్పయ్య, రూరల్, భూత్పూర్ ఎస్సైలు పాల్గొన్నారు.

అర్హత ఉంటే సంక్షేమ పథకాలు

● కలెక్టర్ విజయేందిర బోయి

జడ్చర్ల, జనవరి 23: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయనున్నట్లు కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. గురువారం జడ్చర్ల మండలంలోని చిట్ట బోయిన్‌పల్లిలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గ్రామసభలో చదివింది దరఖాస్తు దారుల జాబితా మాత్రమేనని, తుది జాబితా కాదని స్పష్టం చేశారు. జాబితాలో పేర్లు లేనివారు దరఖాస్తు చేసుకుంటే పరి శీలించి మంజూరు చేస్తామన్నారు. అమలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. అలాగే జడ్చర్ల మున్సిపాలి టీలోని 9వ వార్డు విజయనగర్ కాలనీలో గురువారం నిర్వహిచిన వార్డుసభకు అదనపు కలెక్టర్ శివేంద్రప్ర తాప్ హాజరై మాట్లా డారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహాన్, తాసీల్దార్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

సంతకాల సేకరణ

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 23: బేటీ బచా వో-బేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పదేళ్లు పూర్తైన సందర్భంగా జిల్లాలో చేపడుతున్న అవగా హన కార్యక్రమాల నిర్వహణపై కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యంలో అధికారులు సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం కలెక్ట రేట్‌లో కలెక్టర్ సంతకం చేసి ప్రారంభించారు.

ఉద్యోగులకు కేటాయించిన 8 డబుల్ ఇండ్లు రద్దు

మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు కేటా యించిన 8 డబుల్ బెడ్రూం ఇండ్లను రద్దు చేసినట్ల కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో వీరికి ఇండ్లు మంజూరయ్యాయని, అయితే అనర్హులుగా గుర్తించి రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఇండ్లను వెంటనే స్వాధీనం చేసుకోవాలని మహబూబ్‌నగర్ అర్బన్ తాసీల్దార్‌ను ఆదేశించారు. ఇండ్లు పొందిన ప్రభుత్వ ఉద్యోగులపై సీసీఏ నిబం ధలను అనుసరించి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అర్హులకు ప్రాధాన్యం కల్పించాలి

నవాబ్‌పేట, జనవరి 23: గ్రామసభల్లో అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత కల్పించాలని అదనపు కలెక్టర్ మోహన్‌రావు అధికారులకు సూచించారు. మండలంలోని చౌడూర్‌లో గురువారం ఏర్పాటు చేసిన గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడారు. తాసీల్దార్, ఎంపీడీవో పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయనది ఏమనగా, Mahabubnagar కి చెందిన Smt.C. Ramya W/o Pula Praveen Kumar, aged 33 years, Occ: House Hold R/o H.No.8-4-27/B, Near Hanuman Temple, Vadderabasthi, Padmavathi Colony, Mahabubnagar **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential H.No.8-4-27/B, ward no.8, block no.4, an extent of 200 Sq.yards, ground floor RCC roof plinth area 805.53 Sq.fts., situated within the limits of Vadderabasthi Mahabubnagar. **Bounded by: East:** House of Krupaiah, **West:** House of Ramulu, **North:** House of others, **South:** CC Road.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయనది ఏమనగా, Smt. Matla Sujatha W/o Matla Mallesh, aged 30 years, Occ: Agriculture, R/o H.No.5-28, Karvena Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & Parcel of Residential House No.5-13 an extent 105.24 Sq.yards, block no. 5. situated within the limits of Karvena Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist.
Bounded by: East: House of Bola Narayana, **West:** Open Place of others, **North:** Road & House of Chinthala Narsimha, **South:** House of Ganji Laxmamma
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Vadthya Mallesh S/o V.Kotya Nayak, age 25 years, Occ: Business, R/o H.No.7-10, Vandargutta Thanda Kollampally G.P, Nara yanapet Mandal & Dist, **Applicant/ Borrower/ Prop.Holders** Smt. Sonam W/o Tuljya Nayak, age 24 years, Occ: Agri, R/o H.No.1-03, Mandipally Patha Thanda, Dhanwada mandal, narayanapet Dist,గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీ కరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయి ములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential Open Plot No.22, admeasuring 173.33 Sq. Yrds., Sy.No. 669/a, 669/A, situated at Marikal Village Shivara of Marikal Mandal, Narayanapet Dist. which is bounded as under: **East:** Plot No.9 **West:** 25ft Road **North:** Plot No.21, **South:** others Land.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయనది ఏమనగా, Mahabubnagar కి చెందిన LLyas Khan S/o Abbas Khan, aged 40 years, Occ: Pvt. Employee, R/o H.No. 1-10-19/3/5, Shashab gutta, Mahabub nagar, **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house open plot, part of plot No.36, an extent of 100 Sq.yards, Sy.no.105/2Voo situated within the limits of Christianpally, Mahabubnagar **Bounded by: East:** Plot No.36 remaining part, **West:** 15 ft. road, **North:** Plot No.36 remaining part, **South:** 20 ft. road.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Smt.Sujatha W/o B.Krishna, age 38 years, Occ: Business, R/o H.No.5-5-68, Palla Harijan Wada, Narayanpet town &Dist., **Applicant/ Borrower** B.Krishna S/o B. Balappa, age 42 years, Occ: Business, R/o H.No.5-5-68, Palla Harijan Wada, Narayanpet town & Dist., **Co-Borrower/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential Open Plot No.12, admeasuring 133.33 Sq.Yrds., out of Sy.No. 506/AA AA, 507/AA,Ward No.1, Block No.6 (LP No. 0002/L0/ 3065/ 2024) situated at Pallabuzurgu Village Shivara, Narayanpet Mandal, Narayanapet Dist. which is bounded as under: **East:** Plot No.11 **West:** Plot No.13 **North:** Plot No.2, **South:** 30ft wide
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Azmatullah Khan S/o Osman, age 40 years, Occ: Business, R/o H.No.1-6-41/43/A, Sathya Sai Colony, Narayanpet town & Dist., **Applicant/ Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential Open Plot admeasuring 183.33 Sq.Yrds., out of Sy.No.244/a, situated at Pallabuzurgu Village Shivara, Narayanpet Mandal, Narayanapet Dist. which is bounded as under : **East:** 15 ft wide road **West:** 20ft wide road, **North:** Plot od Naik, **South:** Plot of Gopal.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Ramatirtham Sandesh Kumar S/o Ramatirtham Cornelies age 32 years, Occ: Business, R/o H.No.10-Ye0037,, Laxmi Nagar Colony,Yenugonda Mahabubnagar Dist., **Applicant/ Borrower/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential Open Plot No.268, admeasuring 200 Sq. Yrds., out of Sy.No. 468, 469/EE Block No.13, situated at Devarkadra Village of Devarkadra Mandal, Mahabubnagar Dist. which is bounded as under: **East:** Plot No.256 **West:** 25ft wide road **North:** Plot No.269, **South:** Plot No.267.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Rangapuram Ram Bhupal Reddy S/o R.Nagi Reddy, aged 52 years, Occ: Business, R/o H.No.4-84, Veltoor Village, Peddamandadi Mandal, Wanaparthy Dist., **Applicant / Borrower,** Rangapuram Jagadishwar Reddy S/o Rangapuram Ram Bhupal , aged 46 years, Occ: Business, R/o H.No.4-84, Veltoor Village, Peddamandadi Mandal, Wanaparthy Dist., **Co-Applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY: SCHEDULE -1
All that the part & parcel of residential house Plot No.42,in Sy.No.183/A/2/1/1& 183/A-3 an extent 183.33 Sq.yards, situated within the limits of Chinnamunagalched Village, Addakal Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** Plot no.32, **West:** 30ft road, **North:** Plot no.41, **South:** Plot no.41.
SCHEDULE -2 : All that the part & parcel of residential house Plot No.32,in Sy.No. 183/A/2/1/1& 183/A-3 an extent 183.33 Sq.yards, situated within the limits of Chinnamunagalched Village, Addakal Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:**33ft road, **West:** Plot no.42,**North:** Plot no.33, **South:** Plot no.31.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Avvolla Srinivas S/o Avvolla Venkataiah, aged 20 years, Occ: Business, R/o H.NO.17-4-62/8, Near Hanuman Temple,Boyapally, Mahabubnagar. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవ టానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house Plot No.65,extent 200.00 Sq. yards, in Sy.no. 2/AA/1 &2/1/1 Ward no.17 Block no.4 situated within the limits of Boyapally, Mahabubnagar. **Bounded by: East:** Plot no.82, **West:** 30ft road, **North:** 30ft road, **South:** plot no.66.
SCHEDULE -2 : All that the part & parcel of residential house Plot No.103, extent 200 Sq. yards, Sy,no.2/AA/1&2/1/1, ward no. 17, Block No.4, situated within the limits of Boyapally, Mahabubnagar.
Bounded by: East: 30 ft road, **West:** Plot No.106, **North:** Plot No.104, **South:** Plot no.102.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు B.Raghu S/o B.Krishnaiah, age 40 years, Occ: Business, R/o H.No.2-3-69, Agraharpet Street, Narayanpet town & Dist., **Applicant/ Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential Open Plot No.7,8,9,10 together admeasuring 533.32 Sq.Yrds., out of Sy.No.509/E,509/a/a & 509/e/a, situated at Pallabuzurgu Village Shivara, Narayanpet Mandal, Narayanapet Dist. which is bounded as under : **East:** Road, **West:** Road, **North:** Plot No.6 &11, **South:** Road.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748